మాట్లాడుతున్న పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, జనవరి 29: అసెంబ్లీలో మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ అన్నారు. మంథని లోని రాజగృహలో సోమవారం ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని భారత జాగృతి అధ్యక్షు రాలు, ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ విజ్ఞప్తికి మంథని నియోజకవర్గం పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహనీయుల చరిత్రను మరుగున పెట్టే ప్రయత్నాలు చేస్తున్నద న్నారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్ర తినిధులు, నాయకులు ఎగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్‌లాల్, కుమార్, కాయితి సమ్మయ్య, శంకర్, గట్టయ్య, గొబ్బూరి వంశీ, రమేశ్, సంపత్, ఆసిఫ్ ఉన్నారు.

ఉత్పత్తితోపాటు క్రీడలకూ ప్రాధాన్యం

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 29 : సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తితో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇస్తున్నదని ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ తెలి పారు. ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో డబ్ల్యూపీఎస్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వివిధ క్రీడాపోటీలకు సంబంధించిన దుస్తులను స్పోర్ట్స్ మేనేజర్ అందజేశారు. సంస్థ క్రీడా పోటీల్లో రాణించి డివిజన్ కీర్తిని చాటాలని సూచించారు.

కంప్యూటర్ శిక్షణ తరగతుల పరిశీలన

ఆర్జీ-2 సేవా సమితి ద్వారా ప్రభావిత, సింగరేణి మహిళలకు ఉచితంగా నిర్వహిస్తు న్న కంప్యూటర్ శిక్షణ తరగతులను ఏరియా జీఎం సూర్యనారాయణ పరిశీలించారు.

డంప్‌మెన్ పోస్టులకు రాత పరీక్షలు

సింగరేణి సంస్థ ఆర్జీ-2 యాజమాన్యం డివిజన్‌లో ఖాళీగా వున్న డంప్‌మ్యాన్ (ట్రి ప్‌మెన్) రాత పరీక్షలను ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ పరిశీలించారు. సోమవారం సింగరేణి సెక్టార్-3 పాఠశా లలో ఇంటర్నల్ ఉద్యోగుల భర్తీలో భాగంగా సర్వేస్ జనరల్ మజ్దూర్‌గా పని చేస్తున్న ఉద్యోగుల నుంచి యాజమాన్యం డంప్ మ్యాన్ పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. మూడు ఖాళీలకు 107 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 93 మంది పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్ర మంలో ఎస్‌వోటు జీఎం అబ్దుల్ సలీం, డీజీ ఎం(ప) జీ రాజేంద్రప్రసాద్, ఐఈడీ మురళీకృష్ణ, డీవైపీఎంలు వేణుగోపాల్, వంశీ ధర్, సురేందర్, సెక్యూరిటీ అధికారి షరీఫ్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, ఏఐటీ యూసీ డివిజన్ కార్యదర్శి జీగురు రవీం దర్, సేవా కోర్డినేటర్ బీ. దేవా రెడ్డి, హెచ్ఎం సుందర్ పాల్గొన్నారు.

అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

పెద్దపల్లి రూరల్, జనవరి 29: అప్పన్న పేట సింగిల్ విండో చైర్మన్ దాసరి చంద్రారె డ్డిపై వారం క్రితం వైస్ చైర్మన్ చింతపండు సంపత్ ఆధ్వర్యంలో జిల్లా సహకార అధి కారి శ్రీమాలకు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారు. స్పందించిన జిల్లా సహకార అధికారి సింగిల్ విండో కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. 13మంది డైరెక్టర్లకు గాను చైర్మన్ దాసరి చంద్రారెడ్డి తో పాటు మండల రాజి రెడ్డి మినహా మిగిలిన 11మంది సభ్యులు అవిశ్వాసానికి అనుకూలమని ప్రకటించారు. చైర్మన్ చంద్రారెడ్డిపై అవిశ్వాసం నెగ్గినట్లు డీ సీవో తెలిపారు. మంగళవారం మళ్లీ సమా వేశం ఏర్పాటు చేసి చైర్మన్ ఎన్నిక నిర్వహి స్తామని, అప్పటి వరకు ప్రస్తుత వైస్ చైర్మన్ చింతపండు సంపత్ చైర్మన్‌గా కొనసాగుతా రని డీసీవో పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మా నం, చైర్మన్ ఎన్నిక విషయంలో అధికారులు గ్రామంలో ఎలాంటి ప్రచారం, ఆర్భాటం లేకుండాగోప్యంగా జరుపుతుండడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

చిరంజీవిని కలిసిన సంపత్ నంది

చిరంజీవికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెల్పుతున్న సంపత్ నంది

ఓదెల, జనవరి 29: మెగాస్టార్ చిరంజీ వికి కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ పుర స్కారం ప్రదానం చేయగా, ఓదెలకు చెం దిన ప్రముఖ సినీ దర్శకుడు సంపత్ నంది హర్షం వ్యక్తం చేశారు. సోమవారం హైదరా బాద్‌లో చిరంజీవి ఇంటికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సింహం బొమ్మ ధ్వంసం

రామగిరి జనవరి 29 : రత్నాపూర్ ప్రధాన దారిలో కమాన్ దగ్గర జీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సింహం బొమ్మను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి కారుతో ఢీకొట్టి ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు సోమవారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీసీ కెమెరాల పుజీల ఆధారంగా ఆరా తీస్తున్నట్లు పోలీసులు తెలిపారు. లక్ష్మీ నృసింహస్వామి ప్రతి రూపమైన సింహం బొమ్మను కూల్చివేయడాన్ని సర్పంచ్, గ్రామస్తులు ఖండించారు.

నియామకం

ఓదెల, జనవరి 29: సదాశయ ఫౌం డేష న్ జాతీయ కార్యదర్శిగా ఓదెలకు చెందిన ప్రై వేట్ వైద్యుడు మేరుగు భీష్మాచారి నియ మితుల య్యారు. భీష్మాచారి కొంత కాలం గా సామాజిక సేవలో ముందున్నారు. 100 కు పైగా నేత్రాలను దానం చేసేలా ప్రజల్లో చై తన్యం పెంపొందించి ప్రశంసలు పొందారు.

పేరెంట్స్ డే

పాలకుర్తి, జనవరి29: గన్‌శ్యాందాస్ న గర్ యూనివర్సల్ పాఠశాలలో సోమవారం పేరెంట్స్ డే నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు తల్లిదండ్రులను సన్మానించి, పాదాభివందనం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All
NAME OF CHANGE
★Venisetti Ramesh S/o Anjaneyulu H.No. 20-224, Vidyanagar, Huzurabad Town & Mandal, Karimnagar Dist, TS, my surname was Changed as Venishetti Ramesh S/o Anjaneyulu As per Aadhar Card.
NTK-0000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

'సమ్మక్క' జాతర ఘనంగా నిర్వహించాలి

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

అధికారులతో జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 29: సమ్మక్క-సా రలమ్మ జాతర గతం కంటే ఘనంగా నిర్వ హించేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. గోదా వరి పుష్కర ఘాట్ వద్ద సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని ఎమ్మెల్యే సోమవారం సంద ర్శించారు. గద్దెల వద్ద కొబ్బరికాయ కొట్టారు. అనంతరం జాతర ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. జాతర పరిసరాల్లో సింగరేణి ఆధ్వ ర్యంలో ఓబీ మట్టిని నింపాలని, వాణిజ్య దుకాణాలు, పోలీసు కంట్రోల్ రూమ్స్, వార్ రూమ్స్, మెడికల్ రూమ్స్, మీడియా గది, ఎంట్రీ -ఎగ్జిట్ తదితర అన్నింటినీ పొందుప రిచి లే అవుట్ తయారు చేయాలన్నారు. అనం తరం రోడ్డుకు కొట్టుకు వచ్చిన బోటును క్రేన్ సహాయంతో నది వద్దకు చేర్చి ప్రారంభోత్సవా నికి సిద్ధం చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. అమ్మవార్ల గద్దెలకు కొత్త టైల్స్ వేయడంతోపాటు లోపలి ప్రాంగణమంతా తాండూరు రాయి వేయాలని సూచించారు. పుష్కర ఘాట్ వద్ద మెట్లు, నీటికి మధ్య ఎన్టీ పీసీ ఫ్లోరింగ్, షెడ్ల ఏర్పాట్లు ఆర్ఎఫ్‌సీఎల్ చేప ట్టాలన్నారు. భక్తులకు మరింత సేవలు అందిం చేందుకు వాణిజ్యసంస్థలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. జాతరలో సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలు తమ సిబ్బంది, వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. అనం తరం ఎమ్మెల్యే గోదావరిలో పడవను స్వయంగా నడిపారు. మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, కార్పొరేటర్లు ధాతు శ్రీనివాస్, మహంకాళి స్వామి, ముస్తఫా, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు స్యూ నారాయణ, వంశీకృష్ణ, సీఐలు ప్రమోద్‌రావు, ప్రసాదరావు, ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీనివాస్, దేవాదాయ శాఖ అధికా రులు సుజాతారెడ్డి, కాంతారెడ్డి, జాతర కమిటీ చైర్మన్ పిన్నింటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

కేశోరాం కార్మికుల సమస్యలు పరిష్కరిస్త

పాలకుర్తి, జనవరి29: బసంత్‌నగర్ కేశో రాం పర్మినెంట్ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను సోమ వారం సన్మానించారు.సుదీర్ఘ కాలం కేశోరాం కాంట్రాక్టు, పర్మినెంటు కార్మిక సంఘానికి అధ్యక్షుడిగా పనిచేసిన తనకు కార్మికుల సమ స్యలపై అవగాహన ఉందన్నారు. త్వరలో బిర్లా యాజమాన్యంతో మాట్లాడి కార్మికుల సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ పేరు, ఎమ్మెల్యే పేరుచెప్పి ఎవ రైన వసూళ్లకు దిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈసంద ర్భంగా యూనియన్ అధ్యక్షుడు బయ్యపుమ నోహర్‌రెడ్డి, కార్మికులు ఎమ్మెల్యేను సన్మానిం చారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేణిశ్రీనివాస్, ప్రధానకార్య దర్శి దాడి మహేష్ నాయకులు పాల్గొన్నారు.

తనిఖీలు

జూలపల్లి, జనవరి 29 : జూలపల్లిలోని సింగిల్ విండో గోదాంతోపాటు, ప్రైవేట్ షాపుల్లో ఎరువుల నిల్వలను పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, ఏవో ప్రత్యూష సోమవారం తనిఖీ చేశారు. రికార్డులు, రిజిష్టర్లు, నిల్వలు, అమ్మకాలను పరిశీలించారు. మండ లంలో 94 మెట్రిక్ టన్నుల యూరియా అందుబా టులో ఉందని తెలిపారు. డీలర్లు ఈపీవోఎస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయాలు కొనసా గించాలని సూచించారు.

విద్యార్థులకు పోటీలు

ధర్మారం,జనవరి 29: ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆంగ్లభాష (స్పెల్ విజర్డ్) పోటీలు నిర్వహిం చారు. నంది మేడారం జడ్పీ పాఠశాల విద్యార్థిని తోషిబా ప్రథమస్థానంలో నిలిచింది. సాంస్కృ తిక విభా గంలో కొత్తూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి నులు ఎస్ శర ణ్య, ఎస్ శాలిని, కే అలేఖ్య, కే అక్షిత, స్పెల్ విజార్డ్‌లో బీ కీర్తన ప్రతిభ చూపి జిల్లా స్థా యి పోటీలకు ఎంపికైనట్లు మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

కాల్వశ్రీరాంపూర్, జనవరి29: ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8,9 తరగతి విద్యార్థులకు సోమ వారం స్పెల్ విజార్డ్ , డ్రామా పోటీలు నిర్వహిం చారు. స్పెల్ విజార్డ్ పోటీల్లో ఎస్ రాంచరణ్((వె న్నంపల్లి) ప్రథమ, పి రశ్మిత (పెగడపల్లి) ద్వితీయ స్థానాల్లో నిలిచారు. డ్రామా కాంపిటేషన్‌లో పెగడ పల్లి విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. అనం తరం విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. మండల కన్వీనర్ కూరపాటి సత్యప్రకాష్ రావు , కో కన్వీ నర్ దిడ్డి సతీశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ఎంతవో రాజయ్య, హెచ్ఎం సునీత, ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

సంకష్ట హర చతుర్థి వేడుకలు

మంథని, జనవరి 29: సంకష్ట హర చతు ర్థి సందర్భంగా మంథనిలోని శ్రీ మహాగణ పతి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుడు పల్లి రా ము అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

బొగ్గు ఉత్పత్తి సర్వే కీలకం

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 29 : సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో సర్వే డిపార్టుమెంట్ కీలకమని కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురువయ్య తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా 24మంది సర్వే అధికారులకు ఆర్జీ-2 ఏరియాలోని సింటార్స్‌లో ఆటోకాడ్, సివిల్, త్రిడీ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు సోమవారం ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, రీజియన్ సేఫ్టీ జీఎం సాంబయ్య, కార్పొరేట్ సర్వే జీఎం పీకే రవిలతో కలిసి ప్రారంభించారు. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండు వారాల పాటు సింగరేణిలో బొగ్గు, ఓబీ ఉత్పత్తి తీసే విధానంపై సర్వే అధికారులకు నూతన టెక్నాలజీపై ఇస్తున్న శిక్షణను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమం లో సింటార్ డీజీఎం ఏఏకేకే శర్మ, నిమ్ డీజీఎం హుస్సేనీ, ఫ్యాకల్టీ దినకర్ పాల్గొన్నారు.

ఉద్యోగాల కోసం మోసపోవద్దు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 29: ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉద్యోగాల నియామకాలపై అధికార ప్రకటన ఉం టుందని, ఏజెన్సీదారులు, దళారుల మాయమా టలకు ప్రజలు మోసపోవద్దని ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం సోమవారం విడుదల చేసిన ప్రక టనలో పేర్కొంది. ఆర్ఎఫ్‌సీఎల్ రెగ్యులర్ రిక్రూట్ మెంట్ ఆల్ ఇండియా బేస్ ఓపెన్ కాంపిటీషన్ ప్రక్రియ ద్వారా ఉంటుందని పేర్కొన్నారు. కంపెనీ రెగ్యులర్ నియామకాలకు నోటిషికేషన్ ద్వారా పత్రికల్లో ప్రచారం, ఆర్ఎఫ్‌సీఎల్ వెబ్‌సైట్‌లో పొం దపరుచనున్నట్లు పేర్కొంది. ఉద్యోగాల కోసం ఎవ రికీ డబ్బులు చెల్లించవద్దని, జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

సమ్మిరెడ్డి వారసుడికి సూటబుల్ జాబ్

ఆందోళ న చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

అంగీకరించిన సింగరేణి యాజమాన్యం

గోదావరిఖని/ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 29: సింగరేణి సంస్థ జీడీకే-2ఏ గనిలో జరిగిన ప్రమాదం లో గాయపడి మృతి చెందిన మైనింగ్ సర్దార్ మందాడి సమ్మిరెడ్డి కుమారుడికి సూటబుల్ జాబ్‌గా ఫోర్‌మెన్ ట్రైనీ ఉద్యోగాన్ని ఇవ్వడా నికి సింగరేణి యాజమాన్యం అంగీకరిం చింది. సింగరేణి చరిత్రలోనే ఎన్నడూ లేనివి ధంగా సమ్మిరెడ్డి వారసుడికి ఫోర్‌మెన్ ట్రైనీగా నేరుగా ఉద్యోగంలోకి తీసుకోవడా నికి సంస్థ సీఎండీ తోపాటు ఇతర అధికా రులు ఆమోదం తెలి పారు. ఈ నెల 22న జరిగిన ప్రమాదంలో గాయపడిన సమ్మిరెడ్డి చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి చనిపో యాడు. సోమ వారం గోదావరిఖని దవా ఖానకు సమ్మిరెడ్డి మృతదేహాన్ని తీసుకురా వడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. గుర్తింపు సంఘం ఏఐటీయూసీతోపాటు ఇతర కార్మిక సంఘాలు ఆందోళనకు దిగాయి. కోటి రూపా యల పరిహారంతో సమ్మిరెడ్డి వారసుడికి సూటబుల్ జాబు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. చివరకు యాజమాన్యం పరిహారం విషయం లో తాము నిబంధనలు అతిక్రమించలేమ ని, సూటబుల్ జాబ్ విష యంలో నిర్ణయం తీసుకుంటామని చెప్ప డంతో ఏఐటీయూసీ అధ్యక్షులు సీతా రామ య్య అంగీకారం తెలుపుతూ ఆందోళన విరమించేలా చర్యలు తీసుకున్నారు.

సమ్మిరెడ్డి మృతి బాధాకరం

సమ్మిరెడ్డి మృతిపై ఏఐటీయూసీ అధ్య క్షుడు వాసిరెడ్డి సీతారామయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమ్మిరెడ్డి మృతి బాధాకర మని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్య దర్శి ఆరెల్లి పోచం, నాయకులు రంగు శ్రీని వాస్, సుంకె అశోక్, వెంకటరెడ్డి, మిట్ట శంకర్, మహేందర్, సోహెల్, శ్రీనివాస రావు, రామస్వామి, నాగేందర్, ప్రభుదాస్, సురేశ్ పాల్గొన్నారు. సమ్మిరెడ్డి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం మృతదేహాన్ని స్వగ్రా మం వరంగల్ జిల్లాలోని దస్తగిరి పల్లెకు తీసుకవెళ్లారు.

టీబీజీకేఎస్ సంతాపం

మైనింగ్ సర్దార్ మందాడి సమ్మిరెడ్డి మృతిపై టీబీజీకేఎస్ సంతాపం ప్రకటిం చింది. ఉత్పత్తి సాధనకు యాజమాన్యం కార్మికులపై తీవ్ర ఒత్తిడి పెంచుతూ రక్షణ చర్యలను ఉల్లంఘిస్తున్నదని ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య, గండ్ర దామోదర్, కార్యదర్శి వడ్డెపల్లి శంకర్, పర్లపల్లి రవి ప్రకటనలో ఆరోపించారు. 2ఏ గనిలో రక్షణ చర్యలు విస్మరించిన ఫలితంగా మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి ప్రాణాలు కోల్పోయాడని పేర్కొన్నారు. ప్రమాదానికి కారణమైన మే నేజర్, ప్రాజెక్టు ఆఫీసర్లపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టీబీజీకేఎస్ పోరాటం చేస్తుందని తెలిపారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

జీడీకే -2ఏ బొగ్గు గనిలో ప్రమాదా నికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠా కూర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ నుంచి సమ్మిరెడ్డి మృతదేహం గోదావరిఖనికి సింగ రేణి ఏరియా దవాఖానకు తరలించగా ఎమ్మె ల్యే పూలమాల వేసి నివాళుల ర్పించా రు. సింగరేణి యాజమాన్యానికి ఉత్ప త్తిపై ఉన్న శ్రద్ధ రక్షణపై లేదని విమర్శిం చారు. అధికారుల నిర్లక్ష్య మూలంగానే సమ్మిరెడ్డి మృతిచెందారని ఆరోపించారు. ప్రమాద ఘటనపై విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకో వాలని, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాలు

పతకాలు సాధించిన విద్యార్థులు

మంథని, జనవరి 29: జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే సంస్థ క్రీడాకారులు ప్రతిభ చూపారు. మంచిర్యాలలోని పద్మనా యక కల్యాణ మండపంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో అకాడమీ క్రీడాకా రులు పతకాలు సాధించారు. తాటి క్రిష్‌వి రాట్, బండారి మణికంత బంగారు, బెజ్జంకి అక్షయ, కీర్తన్, ఎండీ ఇక్ర వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వీరిని వారిని కాయ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వీ నరేందర్, కోశాధికారి సాయికుమార్, జపాన్ షిటోరియా కరాటే రాష్ట్ర అధ్యక్షుడు, కాయ్ రిఫరీ కమిషన్ చైర్మన్ పాపయ్య, ఆర్గనైజర్, ఇన్‌స్ట్రక్టర్లు సంపత్, నాగలక్ష్మి, సర్వేశ్ తదితరులు హాసిని అభినందించారు.

పీఎఫ్, ఈఎస్ఐ సేవలను వినియోగించుకోవాలి

కోల్‌సిటీ, జనవరి 29: ఉద్యోగ ప్రావి డెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, ఈఎస్ఐ అంది స్తున్న సేవలను కార్మికులు వినియోగించుకో వాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ కోరారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఈపీఎఫ్ఓ, ఈఎస్ఐ సంస్థలు సంయుక్తంగా నిధి ఆప్ కే నికత్ 2.0 పేరుతో సోమవారం అవగాహన కల్పిం చారు. ఈ సంస్థల సేవలకు సంబంధించి కార్మికులకు ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించుకోవాలని కమిషనర్ సూచించారు. బీమా, పింఛన్, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు, అవస రాల నిమిత్తం రుణాలు, ఈపీఎఫ్‌లో జమ చేసిన నిధికి అనుగుణంగా ఇస్తున్నట్లు ఈపీ ఎఫ్‌వో రీజినల్ కమిషనర్ తానయ్య సెల్వ ట్కార్ తెలిపారు. పలువురు కార్మికులు ఖా తాలకు సంబంధించిన సమస్యలను సిబ్బం ది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకున్నారు. కార్యక్రమంలో ఈపీఎఫ్ అధికారులు మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఈఎస్ఐ అధి కారులు వెంకటి, రామ్, నరేశ్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి టౌన్, జనవరి 29: పెద్దపల్లి సీఐ గా రాసూరి కృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. సీఐ ఏసీపీ ఎడ్ల మహేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎంపీపీపై అవిశ్వాస సమావేశం వాయిదా

పాలకుర్తి, జనవరి29: పాలకుర్తి ఎంపీపీ వ్యాళ్ల అనసూయపై అవిశ్వాస తీర్మాన సమా వేశం ఈనెల 30న నిర్వహించాల్సి ఉండగా హైకోర్టు స్టే కారణంగా వాయిదా వేస్తున్నట్లు పెద్దపల్లి ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేశారు. పాల కుర్తి ఎంపీపీపై అవిశ్వాసం ప్రకటిస్తు జయ్యారం ఎంపీటీసీ గంగాధర రమేశ్ గౌడ్‌తోపాటు మరో నలుగురు ఎంపీటీసీలు ఈనెల11న పెద్దపల్లి ఆర్డీవోకు దరఖాస్తు చేశారు. ఈనెల 30న పాల కుర్తి మండలపరిషత్ కార్యాలయంలో అవి శ్వాస సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీవో గతంలో ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్డీవో నిర్ణ యాన్ని సవాల్ చేస్తూ అవిశ్వాస తీర్మానం ప్రజా స్వామ్యానికి, ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా ఉందని పేర్కొంటూ ఎంపీపీ ఈనెల 20న హైకోర్టును ఆశ్రయించారు. అవిశ్వాస తీర్మానం నిలిపివేయాలని హైకోర్టు ఈనెల 25న తాత్కా లిక ఉత్తర్వులు జారీ చేసింది. అవిశ్వాస తీర్మా నంపై సమావేశ తేదీని ప్రకటిస్తామని ఉత్త ర్వుల్లో పేర్కొన్నారు.

పెద్దరాత్‌పల్లిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

గ్రామాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, జనవరి29: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయ రమణారావు తెలిపారు. పెద్దరాత్‌పల్లి లో రూ.50 లక్షలతో నిర్మించనున్న జీపీ ప్రహారీ, పశువైద్యశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓరుగంటి కొమురయ్యగౌడ్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ బొల్లమల్ల కౌసల్య శంకర్, ఉప సర్పంచ్ మహేశ్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, తహసీల్దార్ జాహెద్‌పాషా, ఎంపీడీవో రామ్మోహనాచారి, డాక్టర్లు సురేశ్, సునీత, శ్రీనివాస్ , ఎంపీవో గోవర్ధన్, సూపరింటెండెంట్ సురేశ్, ఏఈ జగదీశ్, పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యమివ్వాలి

అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ

సమీకృత కలెక్టరేట్‌లో అర్జీ తీసుకుంటున్న అదనపు కలెక్టర్

పెద్దపల్లి, జనవరి29: ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్య మివ్వాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్ట